సిద్దులగుట్ట ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

సిద్దులగుట్టలో కార్తీకమాస పూజలు

బచ్చన్నపేట, నవంబర్ 11 : మండలంలోని కొడవటూరులో కొలువైన సిద్ధేశ్వర స్వామిని భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించేకున్నారు. కార్తీకమాస రెండో సోమవారం సందర్భంగా పూజలు నిర్వహించారు. ఆలయ ఈవో చిందం వంశీ నేతృత్వంలో ఆలయ ప్రధాన పూజారి ఓంనమఃశివాయ, అర్చకులు సదాశివుడు, మహాశివుడు ప్రత్యేక పూజలు చేశారు. కార్తీక దీపాలు వెలిగించారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది నూకల లక్ష్మీకాంత్‌రెడ్డి, గంగం భానుప్రకాశ్‌రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు. బచ్చన్నపేటలోని శివభక్త మార్కండేయ ఆలయంలో పూజారి గణపురం ఆనంద్‌స్వామి స్వామివారికి రుద్రాభిషేకం, బిల్వార్చన నిర్వహించారు. పద్మశాలి భక్తులతో పాటు ఇతర భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. పవిత్ర కార్తీక మాసంలో శివుడికి పూజలు చేస్తే కోరిన కోర్కెలు నెరవేరుతాయనేది నమ్మకమని పూజారి ఆనంద్‌స్వామి తెలిపారు.

శరణాలయానికి విద్యుత్ ఉద్యోగుల వితరణ


నిర్వాహకుడికి చెక్కును అందిస్తున్న వేణుమాధవ్

దేవరుప్పుల, నవంబర్ 11: మండలంలోని సీతారాంపురంలోని ప్రేమసదనం అనాథ వృద్ధ శరణాలయానికి ఎన్‌పీడీసీఎల్ ఉద్యోగుల పక్షాన సోమవారం ఎస్ఈ వేణుమాధవ్ రూ.20 వేలను అందించారు. సంస్థ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి శరణాలయం నిర్వాహకుడు బ్రహ్మచారికి చెక్కును అందించారు. వేణుమాధవ్ మాట్లాడుతూ సీఎండీ క్రాంతి వరుణ్‌రెడ్డి సూచనల మేరకు విద్యుత్ ఉద్యోగులు సేవా కార్యక్రమాలకు విరాళం ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌పీడీసీఎల్ టెక్నికల్ డీఈ గణేశ్, డీఈ లక్ష్మీనారాయణరెడ్డి, ఎస్ఏవో జయరాజ్, దేవరుప్పుల ఏడీఈ అనిల్‌కుమార్, ఏఈ నర్సింహారెడ్డి, లైన్ ఇన్‌స్పెక్టర్ నాగేశ్వర్, నర్సయ్య, లైన్‌మెన్ ప్రసాద్ పాల్గొన్నారు

విద్యార్థులకు స్టడీమెటీరియల్ పంపిణీ చేస్తున్న నిర్వాహకులు

టెన్త్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

లింగాలఘనపురం, నవంబర్ 11 : మండలంలోని కళ్లెం హైస్కూల్‌లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు సోమవారం జైభీం ఫౌండేషన్ అధ్వర్యంలో స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. హెచ్ఎం యాదగిరి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఫౌండేషన్ అధ్యక్షుడు మబ్బు రాజ్‌కుమార్ మాట్లాడుతూ పదో తరగతి చదువుతున్న 17 మంది విద్యార్థులకు ఆల్‌ఇన్‌పన్ పుస్తకాలను పంపిణీ చేశామన్నారు. జనవరి 26న ఆటల పోటీలను నిర్వహిస్తామన్నారు. కళ్లెం గ్రామానికి చెందిన దళితరత్న అవార్డు గ్రహీత మబ్బు పరశురాం మాట్లాడుతూ పదో తరగతిలో స్కూల్ ఫస్ట్ వచ్చిన విద్యార్థికి రూ.5 వేల నగదు ప్రోత్సాహకాన్ని, పాఠశాలకు దిన పత్రికలను వేయిస్తానన్నారు. కార్యక్రమంలో నాయకులు నకిర్తి మహేశ్, బాల్నె శేఖర్, కన్నయ్య, సిద్ధులు, సంపత్, నవీన్ పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ మండల కమిటీ నియామకం

లింగాలఘనపురం, నవంబర్ 11 : ఎమ్మార్పీఎస్ మండల కమిటీని సోమవారం నియమించినట్లు ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్, జిల్లా అధికార ప్రతినిధి సందెన రవీందర్, నాయకుడు నల్ల లాజర్ తెలిపారు. మండల కేంద్రంలో వారు విలేకరులతో మాట్లాడారు. మండల అధ్యక్షుడిగా గండి సురేశ్, ఉపాధ్యక్షులుగా నల్ల ఉపేందర్, గండి కరుణాకర్, ప్రధాన కార్యదర్శిగా కొంపెల్లి నాగార్జున, కార్యదర్శులుగా గట్టగల్ల బాబు, చింతల కనకరాజు, గుగ్గిళ్ళ ప్రభాకర్, గట్టగల్ల నవీన్‌ను నియమించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I, the undersigned **MANORANJAN POLALA, S/o. POLALA THIRUPATHI REDDY,** R/o. H.No. 1-7-1229, Advocates Colony, Road No. 3, Hanamkonda, Hanumakonda District - 506001, TG, India, have changed my name to **POLALA MANORANJAN REDDY** and solemnly declare.
NTW-000

CHANGE OF NAME

I, **MADI SRILATHA W/o MADIREDDY RAMCHANDRA REDDY** (Old Name) R/o. H.No. 1-9-735/2, Postal Colony, Subedari, Hanamkonda, Hanumakonda Dist. TG, India, I have changed my name from **MADI SRILATHA** to **EDUNOORI JYOTHI.**
NTW-000

CHANGE OF NAME

I, the undersigned **SRUJANA POLALA, W/o. POLALA MANORANJAN,** R/o. H.No. 1-7-1229, Advocates Colony, Road No. 3, Hanamkonda, Hanumakonda District - 506001, TG, India, have changed my name to **POLALA SRUJANA REDDY** and solemnly declare.
NTW-000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

రాములోరి బ్రహ్మోత్సవాలకు జీడికల్ ముస్తాబు

- ఈ నెల 14 నుంచి ప్రారంభం కానున్న స్వామివారి వేడుకలు
- ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు

జీడికల్‌లోని సీతారామచంద్ర స్వామి ఆలయం (ఇన్‌సెట్‌లో) ఉత్సవమూర్తులు

లింగాలఘనపురం, నవంబర్ 11 : ఉమ్మడి వరంగల్ జిల్లాలో మరో భద్రాద్రిగా పేరు గాంచిన జీడికల్ వీరాచల సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఏటా ఇక్కడి స్వామి వారికి రెండు పర్యాయాలు కల్యాణం జరిపించడం ఆనవాయితీ. ఈ నేపథ్యంలో ఈ నెల 14 నుంచి 27వ తేదీ వరకూ స్వామి వారి బ్రహ్మోత్సవాలు నిర్వహించేందుకు దేవాదాయ శాఖ ఏర్పాట్లు చేసింది. జాతరలో కీలక ఘట్టాలైన తిరు కల్యాణాన్ని 20న, రథోత్సవాన్ని 21న చేపడుతున్నారు. ఆలయ ప్రాంగణంలో చలువ పందిళ్లను వేయించడంతో పాటు ఈ పర్యాయం ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వరంగల్ ఎంపీ కావ్య ప్రత్యేకంగా నిధులు మంజూరు చేశారు. దీనితో ఆలయ ప్రాంగణంలో ప్రత్యేకంగా అదనంగా విద్యుత్ స్తంభాలను, ట్రాన్స్ ఫార్మన్‌ను ఏర్పాటు చేశారు. ఆలయం నుంచి దుర్గమ్మ గుడి వరకూ 1.3 కిలో మీటరు వరకు రూ.20 లక్షలతో రోడ్డును వేయించారు. వాటర్ ట్యాంకులు, పైప్‌లైన్ మరమ్మతులు, మహిళా భక్తులకోసం బమో టాయిలెట్స్‌ను రూ.5 లక్షల వ్యయంతో ఏర్పాటు చేస్తున్నారు. ఈనెల 14న లక్ష్మీపూజ,15న కార్తీక పుష్కరిణి స్నానాలు, 16, 17న నిత్యపూజ, 18న అంకురార్పణ, అగ్ని ప్రతిష్ఠ, 19న ధ్వజారోహణ, బలిహరణం, దేవతాఆహ్వానం, ఎదుర్కోళ్ల మహోత్సవం, 20న తిరుకల్యాణం, 21న రథోత్సవం, 22న పూర్ణాహుతి, 23 నుంచి 25 వరకు నిత్యనిధి, 26న చక్రస్నానం, 27న స్వామివారికి అష్టోత్తర శతఘటాభిషేకం, మహా ఆశీర్వాదంతో జాతర ముగియనుంది.

భక్తులకు సౌకర్యాలను కల్పిస్తున్నాం : వంశీ, ఆలయ ఈవో

జీడికల్ జాతరకు వరంగల్ ఉమ్మడి జిల్లాలనుంచేగాక కరీంనగర్, హైదరాబాద్, రంగారెడ్డి, నల్లగొండ , మహబూబ్‌నగర్ తదితర జిల్లాలనుంచి వేలాదిగా భక్తులు వస్తున్నారు. వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలను కల్పిస్తున్నాం. ప్రత్యేకంగా పోలీసు పికెట్, వైద్యశిబిరం ఏర్పాటుతో పాటు, జనగామ, ఆలేరు నుంచి ప్రత్యేకంగా ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేస్తున్నాం.

స్వామివారిని దర్శించుకున్న డీసీపీ

జీడికల్‌లో జరిగే బ్రహ్మోత్సవాల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా చర్యలు తీసుకుంటున్నామని డీసీపీ రాజమహేంద్రనాయక్ అన్నారు. సోమవారం ఆయన ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. డీసీపీ మాట్లాడుతూ జాతరకు వచ్చే భక్తులకు అసౌకర్యాలు లేకుండా పోలీసు పికెట్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. సీసీ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వివరించారు. ఆయన వెంట ఎస్సై బండి శ్రావణ్‌కుమార్, ఏఎంసీ వైస్ చైర్మన్ కొల్లూరి శివకుమార్, ఈవో కేకే రాములు, ఏలె నరసింహమూర్తి ఉన్నారు.

అర్హులందరికీ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందిస్తాం

ఎమ్మెల్యే కడియం శ్రీహరి


లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కడియం

స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 11 : అర్హులైన లబ్ధిదారులకు అభివృద్ధి, సంక్షేమ పథకాలను పైసా ఖర్చు లేకుండా అందించవలసిన బాధ్యతనాతోపాటు అధికారులపై ఉందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. సోమవారం డివిజన్ కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన సమావేశంలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల్లో స్టేషన్ ఘన్‌పూర్, చిల్పూరు మండలాల్లోని 34 మందికి లబ్ధిదారులకు, సీఎంఆర్ఎఫ్‌లో ఐదుగురికి చెక్కులను ఆయన పంపిణీ చేశారు. కడియం మాట్లాడుతూ కల్యాణలక్ష్మికి దరఖాస్తు చేసుకున్న వారికి నెల రోజుల్లో చెక్కు ఇస్తామని, ఆలస్యమైతే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. స్టేషన్ ఘన్‌పూర్, చిల్పూరు తహసీల్దార్లు వెంకటేశ్వర్లు, సరస్వతి, ఎంపీడీవో విజయశ్రీ, ఆర్ఐలు రవీందర్, సతీశ్, మార్కెట్ చైర్‌పర్సన్ లావణ్యాశిరీష్ రెడ్డి, వైస్ చైర్మన్ నూకల ఐలయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శిరీష్‌రెడ్డి పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలతో బాల్య వివాహల నిర్మూలన

గత బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ సహకారంతో గురుకుల పాఠశాలలను ఇంటర్ వరకు అప్‌గ్రేడ్ చేయడంతో బాల్య వివాహాలకు అడ్డుకట్ట పడిందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మండలంలోని నమిలిగొండలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో నిర్వహించిన మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. వ్యాసరచన, ఉపన్యాస పోటీల విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మాధవీలత, మార్కెట్ చైర్‌పర్సన్ లావణ్యాశిరీష్‌రెడ్డి పాల్గొన్నారు.

నెట్‌బాల్ పోటీల్లో జిల్లాకు తృతీయ స్థానం

జనగామ చౌరస్తా, నవంబర్ 11 : నిర్మల్ జిల్లాలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి నెట్ బాల్ పోటీల్లో జనగామ జిల్లా క్రీడాకారులకు తృతీయ స్థానం లభించింది. మూడు రోజుల పాటు జరిగిన ఈ పోటీల్లో స్థానిక శాన్ మారియా హైస్కూల్ నుంచి తాటి నిహారికతో పాటు పలువురు బాలికలు గెలుపొందారు. ఈ సందర్భంగా బాలికలను పాఠశాల యాజమాన్యంతో పాటు తల్లిదండ్రులు, అభినందించారు.

తృతీయ స్థానం పొందిన జిల్లా క్రీడాకారులు

మృతుడి కుటుంబానికి స్నేహితుల ఆర్థిక సాయం

స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 11 : మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన వేల్పుల సంపత్ తండ్రి సత్తయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న సంపత్ పదో తరగతి స్నేహితులు సోమవారం రూ. 17,700 సాయం అందించారు. స్నేహాన్ని గుర్తు పెట్టుకుని సాయం అందించిన వారికి సంపత్ కృతజ్ఞతలు తెలిపారు.

ఆర్థిక సాయం అందిస్తున్న స్నేహితులు

ఆరు గ్యారెంటీల అమలులో రేవంత్‌రెడ్డి విఫలం : సీపీఎం

మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర నాయకుడు అబ్బాస్

జనగామ చౌరస్తా, నవంబర్ 11 : సీఎం రేవంత్‌రెడ్డిపై ప్రజలకు నమ్మకం పోయిందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఎండీ అబ్బాస్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కామాక్షి వేడుకల మందిరంలో పార్టీ పట్టణ 20వ మహాసభలు జరిగాయి. పార్టీ పతాకాన్ని ఇర్రి అహల్య ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా హాజరైన అబ్బాస్ మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన 'సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే' అంటేనే జనం భయపడిపోతున్నారని విమర్శించారు. సైబర్ నేరాలు జరుగుతున్న క్రమంలో ప్రజల ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్, సెల్ నంబర్లు అడగడం వల్ల తమ వ్యక్తిగత భద్రతకు ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. కుల గణన దేశవ్యాప్తంగా చేపట్టాలన్నారు. ఆరు గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని అబ్బాస్ విమర్శించారు. రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను పెంచకుండా రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నదని, ధాన్యానికి బోనస్ రూ.500 చెల్లించడం లేదని పేర్కొన్నారు. సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, నాయకులు రాపర్తి రాజు, యాదగిరి, బూడిద గోపి, సింగార రమేశ్, పట్టణ కార్యదర్శి జోగు ప్రకాశ్, సుంచు విజేందర్, బాల్నె వెంకటమల్లయ్య, పోత్కనూరి ఉపేందర్, దస్తగిరి, శ్రావణ్, వీరయ్య, కల్యాణి, లలిత పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు

జఫర్‌గఢ్, నవంబర్ 11 : మండలంలోని తిమ్మంపేట పాఠశాలలో 2010 -11 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు సోమవారం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. తమకు విద్యాబుద్ధులు బోధించిన ఉపాధ్యాయులను వారు ఘనంగా సత్కరించారు. పాఠశాల గదులను పరిశీలించి చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఆపదలో ఉన్న స్నేహితులకు అందరం అండగా నిలవాలని నిర్ణయించుకున్నారు. జనవరి 26 వరకు రూ. 50 వేల ఖర్చుతో పాఠశాలలో స్టేజీని నిర్మిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి, ఉపాధ్యాయులు శాంతకుమారి, చంద్రశేఖర్, మల్లికార్జున్, వెంకటేశ్వర్లు, అశోక్ రెడ్డి, చంద్రమోహన్, ప్రమోద్‌రెడ్డి, రామకృష్ణ, సుజన్‌ప్రసాద్, రాజమౌళి, పూర్వ విద్యార్థులు మండల రాకేశ్, మల్లం శంకర్, గుంటి రాజు, ప్రసాద్, రవి, రమేశ్, మానస, ప్రవళిక, స్వాతి, అశ్విని, కరిశ్మ, పూర్వ పాల్గొన్నారు.

సన్నధాన్యానికి రూ.500 బోనస్ ఇవ్వాలి

కొడకండ్ల, నవంబర్ 11 : రైస్‌మిల్లుల్లో అమ్మిన సన్నధాన్యానికి ప్రభుత్వం రూ.500 బోనస్ ఇవ్వాలని మాజీ మార్కెట్ చైర్మన్ ఫేరం రాము తెలిపారు. సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. గత వానకాలం సీజన్‌లో క్వింటాలు ధాన్యానికి రూ. 2600 నుంచిరూ. 2700 వరకు ధర లభించగా, నేడు రూ.2200కే పరిమతమైందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పంట సాయంగా రైతుభరోసా పథకాన్ని అమలు చేయలేదని విమర్శించారు. కొనుగోలు కేంద్రాల్లో అమ్మిన ధాన్యానికి మాత్రమే బోనస్ ఇస్తామని ప్రకటించడం సరికాదన్నారు. రైతులకు న్యాయం చేయకుంటే ఉద్యమిస్తామని స్పష్టం చేశారు.

ఎనిమిది మంది పేకాటరాయుళ్ల అరెస్టు

పాలకుర్తి, నవంబర్ 11: మండలంలోని విష్ణుపురం శివారులోని ఆనంతరెడ్డి ఇంటి ముందు పేకాట శిబిరంపై ఎస్సై దూలం పవన్‌కుమార్ ఆధ్వర్యంలో సోమవారం దాడులు జరిపారు. ఎనిమిది మంది పేకాటరాయుళ్లను పట్టుకున్నన్నారు. వీరి వద్ద నుంచి రూ.33 వేలు, సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గుట్కా, మట్కాపై ఉక్కుపాదం మోపుతామన్నారు. పేకాట ఆడేవారిపై సమాచారం అందించాలని పవన్‌కుమార్ ప్రజలకు సూచించారు. అసాంఘిక కార్యకలాపాలను నివారించాలని కోరారు. ఈ దాడుల్లో హెడ్‌కానిస్టేబుల్ సోమిరెడ్డి, సంపత్, రాజుకుమార్ పాల్గొన్నారు.

కొడకండ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా ఆండాళు

దేవరుప్పుల, నవంబర్ 11: కొడకండ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా మండలంలోని నీర్మాలకు చెందిన నల్ల ఆండాళును నియమించారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. కొడకండ్ల మార్కెట్ కమిటీ పరిధిలో దేవరుప్పుల, పెదవంగర, కొడకండ్ల మండలాలున్నాయి. నల్ల ఆండాళుల గతంలో దేవరుప్పుల జడ్పీటీసీగా బాధ్యతలు నిర్వహించారు. ఈ నెల 13న కొడకండ్ల మార్కెట్ కారాయలయంలో చైర్‌పర్సన్‌గా ప్రమాణ స్వీకారం చేస్తున్నట్లు ఆమె తెలిపారు. వైస్ చైర్మన్‌గా కొడకండ్ల మండలం ఏడునూతులకు చెందిన వ్యాపార వేత్త ఈరెంటి సాయికృష్ణ, సభ్యులుగా కొడకండ్లకు చెందిన దేశగాని నాగరాజు, బాతుల వెంకన్న, వనం మోహన్, నర్సింగపురానికి చెందిన వల్ల బోజు రమేశ్, పాకాలకు చెందిన నారెడ్డి వెంకట్‌రెడ్డి, రామవరానికి చెందిన గిరగాని క్రాంతికుమార్, లక్ష్మక్కపల్లికి చెందిన నామాల ఈదయ్య, కందగుట్ట తండాకు చెందిన బానోత్ యాకూబ్, దేవరుప్పుల మండలం నుంచి వ్యాపారవేత్త బుక్క సతీశ్, కోలుకొండకు చెందిన నల్ల సత్యనారాయణ. పెదవంగర మండలానికి చెందిన ముత్యాల పూర్ణచందర్, పోచంపల్లికి చెందిన కుందూరు మదన్‌మోహన్‌రెడ్డిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు

అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు కోసం సమగ్ర సర్వే

అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్

జనగామలో సర్వేను పరిశీలిస్తున్న పింకేశ్‌కుమార్

బచ్చన్నపేటలో సర్వేను పరిశీలిస్తున్న అధికారులు

జనగామ చౌరస్తా, నవంబర్ 11 : అభివృద్ధికి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే తొలిమెట్టు అని అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని 14వ వార్డులో కొనసాగిన సమగ్ర కుటుంబ సర్వేను ఆయన పరిశీలించారు. సర్వేను వేగంగా నిర్వహించాలని ఎన్యుమరేటర్లకు సూచించారు. సర్వే ఫారంలో తప్పులు లేకుండా కుటుంబ సభ్యుల సమాచారాన్ని నమోదు చేయాలని ఆదేశించారు. అనంతరం హనుమకొండ రోడ్డులోని పాలశీతలీకరణ కేంద్రం, ఇండస్ట్రీయల్ ఎస్టేట్ వద్ద దెబ్బతిన్న డివైడర్లకు చేపట్టిన మరమ్మతు పనులను పింకేశ్ కుమార్ తనిఖీ చేశారు. డివైడర్ నిర్మాణ పనులు నాణ్యతగా చేపట్టాలన్నారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో సూపర్‌వైజర్లు, ప్రత్యేక అధికారులతో సర్వేపై సమీక్ష నిర్వహించారు. సర్వే వివరాలను గోప్యంగా ఉంచాలని ఆదేశించారు. సర్వే మెటీరియల్ భద్రతకు స్ట్రాంగ్ రూమ్‌లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ పేర్ని స్వరూప, ఏఈ మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఇంటింటి సర్వే

బచ్చన్నపేట, నవంబర్ 11 : మండలంలోని అన్ని గ్రామాల్లో ఇంటింటా సర్వే సోమవారం సైతం కొనసాగింది. జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా ఆదేశాల మేరకు ఎన్యుమరేటర్లు కుటుంబ సభ్యుల వివరాలు సేకరించి నమోదు చేస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయాధికారి, మండల ప్రత్యేకాధికారి రామారావునాయ్ ఎన్యుమరేటర్లకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ప్రకాశ్‌రావు, ఎంపీడీవో మల్లికార్జున్ పర్యవేక్షించారు.

అబుల్ కలాం చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్

అబుల్ కలాం ఆజాద్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి

జనగామ చౌరస్తా, నవంబర్ 11 : భారత రత్న, అబుల్ కలాం ఆజాద్‌ను యువత స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను బీసీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ కవి, రచయితగానే కాక రాజకీయవేత్తగా దేశానికి సేవలందించిన బహుముఖ ప్రజ్ఞాశాలి మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని కొనియాడారు. విద్యా శాఖ మంత్రిగా దేశాన్ని ముందుండి నడిపించారన్నారు. కలెక్టరేట్ ఏవో ఏకే మన్సూరి, బీసీ సంక్షేమశాఖ అధికారి రవీందర్ పాల్గొన్నారు.

బాల సదన్‌ను తనిఖీ చేసిన సీనియర్ సివిల్ జడ్జి

జనగామ చౌరస్తా, నవంబర్ 11 : జనగామ పట్టణంలోని బాల సదన్ చిల్డ్రన్స్ హోమ్‌ను సోమవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి సీ విక్రమ్ తనిఖీ చేశారు. వంట గది, స్టోర్ రూమ్, వసతి గృహం రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. విక్రమ్ మాట్లాడుతూ చిన్నారులకు పౌష్టికాహారం అందించాలని ఆదేశించారు. పిల్లలకు మెరుగైన విద్య నందించాలని, ఆరోగ్యం విషయంలో అన్ని చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ జ్యోత్స్న, బాల సదన్ సూపరింటెండెంట్ వెరోనికా పాల్గొన్నారు.

కోమల్ల పీహెచ్‌సీకి వైద్యాధికారి నియామకం

వైద్యాధికారిని సన్మానిస్తున్న గ్రామస్తులు

రఘునాథపల్లి, నవంబర్ 11: మండలంలోని కోమల్ల ప్రాథమిక ఆరోగ్యం కేంద్రానికి వైద్యాధికారి ఇంజమంను నియమిస్తూ కలెక్టర్ ఆదేశాలిచ్చారు. ఇంటింటి సర్వేలో భాగంగా జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌బాషా కోమల్లకు వచ్చిన సందర్భంగా స్థానిక పీహెచ్‌సీకి పూర్తిస్థాయి వైద్యాధికారి లేరని స్థానికులు వివరించారు. దీనిపై స్పందించిన కలెక్టర్ వైద్యాధికారిని నియమించడంతో సోమవారం ఇంజమం విధుల్లో చేరారు. దీంతో గ్రామస్తులు కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వైద్యాధికారిని కలిసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తాటికొండ వెంకటేశ్‌యాదవ్, మేకల అజయ్, తాల్లపల్లి కోమలత పాల్గొన్నారు.

వికారాబాద్ కలెక్టర్‌పై జరిగిన దాడిని ఖండించాలి

జనగామ చౌరస్తా, నవంబర్ 11 : విధి నిర్వహణలో ఉన్న వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌తో పాటు కొడంగల్ డెవెలప్‌మెంట్ అథారిటీ ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఖాజా షరీఫ్, పెండెల శ్రీనివాస్ అన్నారు. సోమవారం వారు మాట్లాడుతూ దోషులు ఎంతటి వారైనా సరే ఉపేక్షించకుండా వారిని చట్ట పరిధిలో శిక్షించాలని డిమాండ్ చేశారు. అధికారులు, ఉద్యోగులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ప్రజలకు ఇబ్బందులుంటే సమస్య పరిష్కారం కోసం ప్రజాస్వామ్యయుతంగా ప్రయత్నించాలి తప్ప చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవడం ఎవరికీ మంచిది కాదని హితువు పలికారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ రాజనర్సయ్య, హఫీజ్, సంపత్, రాంనర్సయ్య, ఉప్పలయ్య పాల్గొన్నారు.

ఎంబీబీఎస్ సీటు సాధించిన విద్యార్థినికి సన్మానం

లింగాలఘనపురం, నవంబర్ 11 : మండల కేంద్రానికి చెందిన గవ్వల మంగ-శ్రీనివాస్ దంపతుల కూతురు అనూష మహబూబాబాద్‌లోని మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్‌లో సీటు సాధించింది. ఈ నేపథ్యంలో విద్యార్థినిని సోమవారం గ్రామస్తులు అభినందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి ఉపాధ్యక్షుడు ఏదునూరి వీరన